www.suryaa.com

సూర్య
దినపత్రిక

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 7 | అక్టోబర్ | 2024 | పేజీలు : 18



## మహాలక్ష్మీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు



8 లో



మొన్న ఆత్మకూరులో ఇద్దరు, రేగొండలో ఒకరు

ఆదివారం ఐనవోలు మండలంలో

పిడుగు పడి ఇద్దరు మృతి

ఉమ్మడి జిల్లాలో తరుచుగా ఘటనలు

ప్రాణాలు కోల్పోతున్న రైతులు, కూలీలు, కాపరులు

పశువుల కోసం, పొలం పనులకు

వెళ్లి మరణిస్తున్న వైనం

# బడుగులపై... పిడుగు పాటు!

పిడుగుపాటుతో

## ఇద్దరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు

శోకసముద్రంలో వెంకటాపురం గ్రామం

**అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 6:** హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని వెంకటపురం గ్రామంలో అకాల వర్షంతో పిడుగు పాటుకు గురై ఇద్దరూ యువతి యువకుడు మృతి చెందారు

మిగతా 2లో..



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 06: వర్షం వచ్చిందంటే చాలు ఉరుములు, మెరుపులతో ఎక్కడో ఒక చోట పిడుగు పడు తుంది. ఉమ్మడి జిల్లాలో తరుచుగా ఘటనలు జరుగుతుండడంతో రైతు కూలీలు కాపరులు, రైతులు ప్రాణా లు కోల్పోతున్నారు ఆరుగాలం కష్టించి పని చేసి తమ కుటుంబాలను పోషించుకుం టున్న రైతుల బతుకుల్లో పిడుగు పాటు ఘటనలు వారి జీవితాలను చిన్నాభి న్నం చేస్తున్నా యి. ఉమ్మడి జిల్లాలో పిడుగు పాటు కు గురై ఎంతో మంది రైతులు, మిగతా 2లో..



2 లో

## పల్లెల్లో గుమ గుమ లాడుతున్న గుడుంబా

## బీజేపీ సభ్యత్వాల కోసం కష్టపడి పని చేయాలి

గ్రామ గ్రామాన సభ్యత్వ నమోదు పెరుగాలి

వరంగల్ జిల్లా బిజెపి సభ్యత్వ ఇంచార్జి కుసుమ సతీష్ బాబు



2 లో

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం సతీమణి మంజుల



2 లో

# బడుగుల పై .... పిడుగు పాటు!

మొదటి పేజీ తరువాయి..

కూలీలు, కాపరులు ఆకాల మరణం చెందుతున్నారు. ఇంటి పెద్దను కోల్పోయి, కుటుంబానికి ఆసరాఅవుతారన్న వారు కోల్పోయి ఆర్థికంగా చితికిపోతున్న కుటుం బాలకు ప్రభుత్వం అందాల్సిన పరిహారం విషయంలో జాప్యం జరుగుతోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

**పిడుగు పాటుకు ఇద్దరు బలి...**

ఉమ్మడి జిల్లాలో పిడుగులు ప్రాణాలు తీస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం ఉ మ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో ఇద్దరు మహిళ కూలీలు మృతి చెందారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లిలో వ్యవసాయ కూలీ పిడుగు పాటుతో కుప్పకూలిపోయింది. ఆదివా రం ఐనవోలు మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందారు. ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన యువతి దౌత్ బాజీ శ్రావణి(17), యువ రైతు కూకట్ల రాజు(25) వ్యవసాయ క్షేత్రం వద్ద పనులు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న క్రమంలో వారిపై పిడుగు పడగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా సెలవులు కావడంతో శ్రావణి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిందని లేకపోతే ఇంత ఘోరం జరిగి ఉండేది కాదని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. ఇద్దరు మృతి తో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# పిడుగుపాటుతో ఇద్దరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు

## శోకసముద్రంలో వెంకటాపురం గ్రామం

మొదటి పేజీ తరువాయి..

యువతి దౌలత్ బాజీ శ్రావణి(17) , కూకట్ల రాజు (25) సంవత్సరాలు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. దౌలత్ బాజీ శ్రావణి స్టేషన్ ఘన్పూర్ నందు శ్రీ సాయి వివేకానంద జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువు తుండగా పండుగ సంద ర్భంగా హాస్టల్ నుండి ఇం టికి వచ్చినట్టు తెలిపారు. ఆదివారం కావడంతో తమకు ఉన్న 30 గుంటల పొలంలో పత్తి పంట వేయగా అది తీయడానికి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో ఎక్కడ ఉన్న కూకట్ల ఐలయ్య పొలం నందు పత్తి తీయడానికి ఐదుగురు కూలి రైతులు కూకట్ల రాజు వ్యవసాయ బావి దగ్గర ఉండడంతో వర్షం ఒకేసారి పిడుగులతో రావడంతో మధ్యలో ఉన్న గుడిసె దగ్గరకి ఇరువురు పంట పొలం నుండి రైతులు పక్కన ఉన్న గుడిసె లోకి వెళ్లడం జరగగానే ఒకేసారిగా





పిడుగు పడడంతో యువరైతు కోకట్ల రాజు ,దౌలత్ బాజీ శ్రావణి పై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందగా కూకట్ల రాజు తల్లి సీరియస్ గా ఉండటంతో హాస్పటల్ కి తరలించారు. ఇది చూసిన గ్రామ ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతులను చూసిన వారందరూ కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న అయినవోలు మండ లం అయినప్పటికీని జఫర్గడ్డ మండలం శివారులో ఉన్నందున జఫర్గడ్ ఎస్సై పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురికి తరలించారు.

# బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం సతీమణి మంజుల



భీమదేవరపల్లి, అక్టోబర్ 6, మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా ముల్కనూర్ లో బొడ్రాయి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల అట్ల బతుకమ్మ కార్యక్రమానికి హాజరై ఆడి పాడారు గ్రామంలోని మహిళలతో బతుకమ్మ ఆటాడి అనంతరం మహిళలకు అట్లు పంపిణీ చేశారు.తొమ్మిది రోజులు ఆడే బతుకమ్మ లో భాగంగా అట్లా బతుకమ్మను ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప రాష్ట్ర నాయకులు మంజుల రెడ్డి బొక్కల స్రవంతి ఆదరి శైలజ కొత్తపల్లి సునీత రసజ్ఞ కాంగ్రెస్ నాయకులు గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలసిన జేయస్అర్

భీమదేవరపల్లి అక్టోబర్ 6 మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ సభ్యత్వ నమోదులో రెండవ స్థానంలో ఉండటం పట్ల శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శనివారం సాయంత్రం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ సభ్యత్వ నమోదు లో తెలంగాణలో జఏయస్అర్ 4000 పై చిలుకు సభ్యుత్వాలతో రెండవ స్థానంలో ఉండటం పట్ల వారికి శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సత్కరించి,హర్షం వ్యక్తం చేశారు,బీజేపీ పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్ళి సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో సురేందర్ రెడ్డి నిలవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా జఏ యస్అర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తల సహకారం తో బీజేపీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవగలిగానని మొదటి స్థానంలో నిలిపేందుకు మీ యొక్క సహాయ సహకారాలు ఇలాగే కొనసాగిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటు సభ్యత్వ నమోదు కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ గుండెలో పెట్టుకొని చూసుకొంటుందని బూత్ కు 200 లక్ష్యాన్ని పూర్తిచేయాలని తెలిపారు.

# పల్లెల్లో గుమ గుమ లాడుతున్న గుడుంబా



వాజేడు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలంలో ప్రతి పల్లెలో గుడుంబా గుమగుమలాడుతుంది. చతిస్గడ్ రాష్ట్రం నుంచి గుడుంబా సరఫరా భారీ మొత్తంలో అక్రమంగా రావడంతో ప్రతి పల్లెలో గుడుంబా గుమగుమలాడుతుంది అధికారులు మాత్రం రహదారులపై కాపులాకాస్తూ గుడుంబాను పట్టుకుంటున్నప్పటికీ ప్రతి పల్లెలో గుడుంబా అమ్ముతున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. గ్రామాలలో గుడుంబా అమ్మే వారిని పట్టుకోవడం లేదని వారు పెద్ద మొత్తంలో ముడుపులు అందజేస్తున్నారని ప్రతి పల్లెలో బహిరంగంగానే ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ గుడుంబా బారినపడి పేద ప్రజలు అనారోగ్యానికి గురై కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు . గ్రామాలలో అమ్మే గుడుంబా స్థావరాలు పై అధికారులు తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రతి గ్రామంలో వందలాదిమంది పేద ప్రజలు అనారోగ్యానికి గురై చనిపోయే ప్రమాదం ఉందని ఇకనైనా అధికారులు స్పందించి గుడుంబా అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బీజేపీ సభ్యత్వాల కోసం కష్టపడి పని చేయాలి

వరంగల్ ప్రతినిధి అక్టోబర్6 సూర్య: భారతీయ జనతా పార్టీ సభ్యత్వాల కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని వరంగల్ జిల్లా బిజెపి సభ్యత్వ ఇంచార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పిలుపునిచ్చారు.బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బిజెపి సభ్యత కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని కడారి గూడెంకు సంబంధించిన సహా ఇంచార్జి లు జడ సతీష్, కుందురు మహేందర్ రెడ్డి తదితరులతో సభ్యత్వ నమోదు పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం సతీష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్న క్రమంలో ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం నుండి బిజెపి కార్యకర్త లను తయారు చేయాల్సిన అవసరం ఏంతైన ఉందని అన్నారు.బిజెపి కుటుంబం లోకి ప్రతి ఒక్కరిని ఆహ్వానించి సభ్యత్వం పెంచాల్సిన అవసరం ప్రతి మండల, జిల్లా పార్టీ కార్యకర్తలపై ఉందని ఆ బాధ్యత ఇంచార్జి లు,సహ ఇంచార్జిలు భాధ్యత తీసుకోవాలని అన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతతో కృషి చేయాలని బిజెపి ఉన్నతికి పనిచేయాలని మండల గ్రామాల్లోని ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో

# మీనాక్షి అమ్మవారి దర్శనం

### మీనాక్షిగా పూజలు అందుకున్న అమ్మవారు



నెక్కొండ అక్టోబర్ 6: దివ్య శక్తిప్రదాతలుగా పేరొందిన కామాక్షి మీనాక్షి విశాలాక్షి రూపాలలో ఒకరైన మీనాక్షి రూపంలో నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు ఆదివారం రోజున భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీరామాలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల మూడు నుండి 12 వరకు పది రోజులపాటు అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించబడుతున్నట్లు ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి తెలిపారు. ఉత్సవాలలో నాలుగవ రోజున ఆదివారం ఉదయం అమ్మవారిని మీనాక్షి రూపంలో కొలిచారు. దక్షిణ భారతదేశంలో మీనాక్షి అమ్మవారు ఎంతో ప్రసిద్ధిని పొందారని, భక్తులకు రక్షణ శ్రేయస్సు సంతానోత్పత్తిని ప్రసాదించే కల్పవల్లిగా మీనాక్షి భక్తులచే పూజలు అందుకుంటున్నారని వేద జ్యోతిష పండితులు శ్రావణ్ శాస్త్రి ఈ సందర్భంగా తెలిపారు . ఆలయాంలో పూజకు హాజరైన భక్తులు అమ్మవారిని నీలం రంగు వస్త్రధారణలో అలంకరించి శనగలు ప్రసాదంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్ అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజు రజిత, మార్త భరత్, కొమ్మారెడ్డి రుక్మిణి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కొమ్ము మానస, ఐల విజయ్ సరస్వతి, కళ్యాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### దుర్గామాతకు ప్రత్యేక పూజలు



గణపురం అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు వినయ్ పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### -పేద కుటుంబంకు అండగా ముప్పనపల్లి సహాయ నిధి

### -దాతల సహాయసహకారాలు మరువలేనిది

### -అధ్యక్షులు అబ్బు సతీష్

కన్నాయిగూడెం, అక్టోబర్ 06(మేజర్ న్యూస్ సూర్య: కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామానికి చెందిన వాసంపల్లి శివలీల 18సంవత్సరాలు తండ్రి వాసంపల్లి రమేష్..గత ఐదు రోజుల క్రితం కూతురు శివలిలాకు జ్వరం వస్తే హన్మకొండలోని శ్రీచక్ర హాస్పిటల్ లో అడ్మిట్ చేపించగా డాక్టర్స్ టెస్టులు చేసి లివర్ వాపు జాండిస్ ఉందని డాక్టర్స్ తెలియచేశారు. హన్మకొండ ప్రయివేట్ హాస్పిటల్ అంటే దాదాపు 2లక్షల రూపాయల వరకు కావాలి. వాసంపల్లి రమేష్ కుటుంబం కూలీ చేస్తే గాని పూటగడవదు.దయామయులైన దాతలు సహాయం చేసి నా కూతురు ప్రాణాలు కాపాడగలరని రమేష్ వేడుకోగా ముప్పనపల్లి సహాయ నిధి దాతల సహాయంతో ఆదివారం రోజున హన్మకొండ లోని హాస్పిటల్ కు వెళ్లి రమేష్ కూతురు శివలిలా ను పరామర్శించి, దాతల సహాయంతో జమ చేసిన 35వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు ఎండీ ఫైజోద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

### వీర్ల విద్యాసాగర్ సేవలు ఎనలేనివి

### 1986 పూర విద్యార్థులు

ఆత్మకూర్ ,అక్టోబర్ 06, (సూర్య న్యూస్): భారత తపాల శాఖలో పోస్ట్ మెన్ గా సేవలందిస్తున్న 1986 పదవ తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థి వీర్ల విద్యాసాగర్ ను ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆ బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యాసాగర్ ఉత్తమ జాతీయ సేవా రత్న అవార్డు పొందడం అభినందనీయమని ఇలాంటి అవార్డులు మున్ముందు ఎన్నో తీసుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వృత్తిపరంగా తపాల శాఖ వారు అందించిన సేవలను గుర్తించి పదోన్నతి ఇవ్వాలని తపాల శాఖ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ కంది రవీందర్ రెడ్డి, ఆచార్యులు తాళ్ల సంపత్, ఆత్మకూరు మండలం ఫోటో స్టూడియో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెల్దె లక్ష్మణ్, పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న సముద్రాల విజేందర్, కొండబత్తుల వేణుగోపాల్, పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు , ఆర్టీసీ కండక్టర్ గుర్రం సుధాకర్,కొట్ర కరుణాకర్ రెడ్డి, తోట చంద్రశేఖర్, బుర రమేష్, ఉప్పుల రవి, గువ్వల సాంబయ్య, బీరం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కొండా పరామర్శ

గీసుగొండ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మనుగొండ, చంద్రయ్యపల్లి గ్రామంలో మృతిచెందిన అల్లం పాల్ రెడ్డి, ఉగ్గే లక్ష్మి పార్థివదేహాలకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిదర్ రావ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబాలను ఓదార్చారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు రడం భరత్,అల్లం మరెడ్డి బొందలు,రాంబాబు, కందికొండ రాజు, అశోక్, శ్రవణ్, బాలరాజు,గన్,క్రాంతి, శివ,చిరంజీవి,రంజిత్, శ్రవణ్, రవికుమార్, జావీద్ పలువురు పాల్గొన్నారు.



# ఆత్మ రక్షణకై కరాటే విద్యను ప్రతీ విద్యార్థులు నేర్చుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన జనరల్ సెక్రెటరీ దనసరి సూర్య




తాడ్వాయి అక్టోబర్ 06మేజర్ న్యూస్ సూర్య: ఆత్మ రక్షణ కోసం కరాటే విద్య ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ యువజన జనరల్ సెక్రెటరీ దనసరి సూర్య అన్నారు. ఆదివారం మేడారంలో షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్సె,కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరై విజేతలుగా నిలిచినా విద్యార్థుల ఆయన అందించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్,ఐఎన్టియుసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి మారం సుమన్ రెడ్డి,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జెల రాజశేఖర్,యూత్ కాంగ్రెస్ మేడారం గ్రామ అధ్యక్షులు సిద్దబోయిన రానా రమేష్ రమేష్,చేర్ప నేతజీ, కుర్సం రవి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వచ్చెను ఉయ్యాలో... చీరలు రాకపోయే ఉయ్యాలో

**బతుకమ్మ చీర మారనుందా?**

**లేదా బతుకమ్మ కానుకకు స్వస్తి పలికినట్లేనా?**

**చీరల స్థానంలో మహిళలకు కొత్త బహుమతి ఇచ్చేనా!**

**బతుకమ్మ పండుగ ప్రారంభమైన చీరల పంపిణీ ఊసే లేదు**

**బతుకమ్మ కానుకల కోసం తెలంగాణ ఆడపడుచుల ఎదురుచూపులు**

ఇనుగుర్తి, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో



ప్రజలందరూ జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ దసరా.ఈ పండుగకు తొమ్మిది రోజుల ముందు అనగా ఎంగిలి పువ్వుల బతుకమ్మ మొదలుకొని సద్దుల బతుకమ్మ వరకు మహిళలు,ఆడపడుచులు,అమ్మలక్కలు అందరూ కలిసి ఎంతో ఆనందంగా బతుకమ్మ ఉత్సవాలను జరుపుకుంటారు.బతుకమ్మ పండుగ సందర్భంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2017వ సంవత్సరంలో నేతన్నలకు ఉపాధి కల్పించడంతోపాటు 18సంవత్సరాలు నిండిన మహిళలకి,ఆడపడుచులకి ప్రేమ పూర్వకంగా తెలంగాణ ప్రభుత్వ కానుకగా చీరలను పంపిణీ చేయడం కోసం ప్రతి ఏటా 300 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తూ వచ్చేది.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు ముందు రోజే అధికారికంగా మహిళలకు,ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించేది.దాంతో బతుకమ్మ చీరలు తీసుకున్న మహిళలు సంతోషంగా ధరించి బతుకమ్మ ఉత్సవాలను జరుపుకునేవారు.అంతేగాక కొందరు మహిళలు ప్రభుత్వం పంపిణీ చేసిన చీరలలో నాణ్యత ఏమాత్రం బాలేదని ఆందోళనలు,గొడవలు చేసిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి.దీని గురించి ఆలోచన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నాసిరకం చీరల పంపిణికి బదులుగా 500/- రూపాయల నగదు పంపిణీ చేసే ఆలోచన ఉన్నదనే ప్రభుత్వ వర్గాల నుంచి వెలువడిన లీకులపై ఏమాత్రం స్పష్టత లేదు.బతుకమ్మ చీరల పంపిణీ విషయంలో సంబంధిత మంత్రులు బహిరంగ సమావేశాలలో మాట్లాడుతూ ఆలస్యమైన చీరల పంపిణీ చేస్తాం అనడంతో మహిళలలో మరింత ఆశలు పెరిగాయి.అయితే బతుకమ్మ పండుగ మొదలై 5రోజులు కావొస్తున్న ఎంతకీ చీరల పంపిణీ గాని 500 రూపాయల కానుక గాని ఊసే లేకపోవడంతో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### వెంటనే తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ కానుకలను ఇవ్వాలి

### -జాటోత్ అరుణ-హరిచంద్,చీన్యా తండా మాజీ సర్పంచ్



బతుకమ్మ కానుకలు ఎప్పుడెప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్న తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఆశలు పెంచి ఒక్కసారిగా వారిని నిరాశపరచడం సరికాదు.కెసిఆర్ ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణీ పండుగల సాగేది.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమాన్ని గంగలో కలిపింది.గత సంవత్సరం బతుకమ్మ పండుగకు నా సొంత ఖర్చులతో సుమారు 40 కుటుంబాలకు నేనే స్వతహాగా చీరల పంపిణీ చేశాను.అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఇనుగుర్తి ఆడబిడ్డలందరికీ చీరల పంపిణీ చేసే ఆలోచన ఉంది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న 4రోజులలో బతుకమ్మ కానుకలను తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఇవ్వాలి.





### తెలంగాణ ఆడబిడ్డలని అగౌరపరచడం సరికాదు

### -బొబ్బిలి మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ తెలంగాణ మహిళలకు అన్యాయం చేసుకుంటూ వస్తూనే ఉంది.అది మరోసారి బతుకమ్మ చీరల పంపిణీ విషయంలో రుజువైంది.కాంగ్రెస్ ప్రభుత్వం చీరలకు బదులుగా 500 రూపాయలను మహిళలకు పంపిణీ చేస్తామని చెప్పింది.బతుకమ్మ మొదలై 5రోజులు కావొస్తుంది ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉంది అయినా కూడా మహిళలకు ఎలాంటి బతుకమ్మ కానుకలను ఇవ్వకుండా తెలంగాణ ఆడబిడ్డలందరినీ అగౌరపరిచింది.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మహిళలందరికీ చీరలను లేదా 500 రూపాయల కానుకను ఇవ్వాలి.

# పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే



జఫర్ గడ్, అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజల పక్షాన నిలబడి తమ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం జఫర్గడ్ మండలంలోని కూనూరు గ్రామంలో శాఖ మహాసభలు యాట మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలన్నారు. దేశంలో కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం జరగాలన్నారు అందుకోసం పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలనాతో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు .కార్మికులు వారు పని చేస్తున్న కంపెనీలలో ఉద్యోగ భద్రత లేక కనీస వేతనం అమలు గాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించకపోగా మధ్య దళారి వ్యవస్థతో మోసపోతున్నారని అన్నారు. గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ కాలంలో మానవ హక్కులు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. బావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని కవులు కళాకారులపై నిర్బంధం పెరిగాయని అన్నారు బిజెపి దాని విధానాలకు తిరేకంగా సిపిఎం పార్టీ నికరంగా నిలిచి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలంటే కమ్యూనిస్టులు బలపడాలని అన్నారు నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు .

సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి మునుముందు రానున్న కాలంలో స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ఈమహాసభలో శాగ యాదగిరిని గ్రామ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాగ శీను ఓరుగంటి తిరుపతి ఓరుగంటి నాగరాజు శాగ నరేష్ లక్ష్మి మూర్చ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

# గ్రామ దేవతలకు పూజలు



గణపురం అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆశ్వయుజ మాసం శరత్ ఋతువు దక్షిణాయనం చవితి విశాఖ నక్షత్రం పర్వదినం సందర్భంగా ఆదివారం గ్రామదేవతలకు రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.ప్రతినెల గ్రామదేవతలకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

## మండల సిపిఎం కార్యదర్శిగా రాజయ్య



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు భూపాలపల్లి మండల నాలుగోవ మహాసభలు ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభల కు పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మహాసభల కు 90 మంది ప్రతినిధులు హాజరై భూపాలపల్లి మండల కార్యదర్శిగా వెలిశెట్టి రాజయ్యను, కమిటీ సభ్యులుగా మాదాసు గోపాలు, దుర్గేష్, సుక్కయ్య, సిహెచ్.బిక్షపతి, రాజశేఖర్, వి రమ, ఎన్. లక్ష్మీనారాయణ, శంకరమూర్తి, డి.శారద, జి.రమ, వసుంధరలను ఎన్నుకున్నారు.

# నాగరికత సమాజానికి నేర్పింది పద్మశాలీలే

**అఖిల భారత పద్మశాలి సంఘం**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్**

**రాజకీయంగా చైతన్యవంతులు కావాలి**

**పెగడపల్లి గ్రామం జిల్లాకే ఆదర్శం**

**సమస్యల సాధనకు అందరికీ అండగా ఉంటాం**

**బచ్చు ఆనందం**

**కమ్యూనిటీ హాల్ , షెడ్ ను ప్రారంభించిన జిల్లా పద్మశాలి కమిటీ**



హసన్ పర్తి , అక్టోబర్ 06, మేజర్ న్యూస్: ప్రపంచానికి నాగరికతను నేర్పింది పద్మశాలి కులస్తులే అని పద్మశాలి కులస్తులు రానున్న రోజుల్లో రాజకీయంగా చైతన్యవంతులు కావాలని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామంలో పద్మశాలి కుల కమ్యూనిటీ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరేందర్ హాజరై ప్రారంభించారు. గ్రామ పద్మశాలి యూత్ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ కమిటీ అఖిల భారత పద్మశాలి సంఘ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించింది.

కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో రాణిస్తూ రాజకీయంగా ఎదుగుదల చూపాలని కోరారు. రెక్క ఆడితే గాని డొక్కాడని పద్మశాలి కులస్తులు చేనేత రంగంతో ఉపాధి లేక వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చేనేత రంగ అభివృద్ధి, పద్మశాలి కులస్తుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఇవాళ పెగడపల్లి గ్రామ పద్మశాలి కులస్తులు చందాలతో కుల షెడ్డును ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇది హనుమకొండ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. పెగడపల్లి గ్రామ యూత్ కమిటీని జిల్లా అధ్యక్షులు ఆనందం అభినందిస్తూ, కమిటీని జిల్లాలోని పద్మశాలీలు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని, తమ వంతు సహకారం జిల్లా పద్మశాలి కులస్తులకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులు నల్ల సత్యం, వెంగళ వేణుగోపాల్, జిల్లా ఆర్గనైజర్ తుమ్మ రమేష్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కనుకుంట్ల లింగమూర్తి, పసునూటి ధర్మవీర్, ప్రధాన కార్యదర్శి గౌడ శ్రీకాంత్, ఆర్గనైజర్ బిట్ల రాజేందర్, కోశాధికారి బూర్ల నాగరాజు, దూడం ప్రశాంత్, రాహుల్, వంశీకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.







## గౌడ సంఘం అధ్యక్షునిగా మినుముల శంకర్



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్6,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామంలో ఆదివారం గౌడసంఘ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నూతన అధ్యక్షునిగా మినుముల శంకర్, ఉపాధ్యక్షునిగా తాళ్లపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కోల తిరుపతి,కార్యదర్శిగాపులి యాకయ్య, కోశాధికారిగా బత్తినిసత్యనారాయణలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మినుముల శంకర్ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో గౌడసంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మినుముల వెంకటేశ్వర్లు ,నర్సయ్య,భాస్కర్, పులి శ్రీనివాస్, యాకయ్య, సమ్మయ్య, రాజేష్ ,రాజు,ప్రశాంత్, నిఖిల్,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతీ యువకులు

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ**

**8న మహబూబాబాద్ ఏ.బి ఫంక్షన్ హాల్‌లో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6,మేజర్ న్యూస్(సూర్య): నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ.బి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 8న మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ జాబ్ మేళా థ్రెడ్జ్ ఐటి గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40+ కంపెనీలకు పైగా పాల్గొంటున్నాయని,కనీస వేతనం 12000/- నుంచి మొదలు ఉంటుందని, 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్పీ తెలిపారు.



## కూష్మాండదుర్గ అలంకారంలో భ్రమరాంబికా దేవి అమ్మవారు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్(6): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమ రాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు నాల్గవ రోజు కూష్మాండ దుర్గ అలంకారములో భక్తులకు దర్శన మిచ్చారు. నిత్యాహ్నికము, శ్రీ సూక్త విధానముచే షోడశోపచార పూజ,లలిత సహస్రనామ పారాయణము,దేవ్యూపనిషత్ పారాయ ణము మహానైవేద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యని ర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు

### రూ.21 వేలతో ప్రత్యేకంగా అలంకరణ



చెన్నారావుపేట అక్టోబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): మహాలక్ష్మి దేవి అవతారంలో దుర్గమాత అమ్మవారు దర్శనమిచ్చారు. ఆదివారం నాలుగవ రోజు చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వరాలయంలో రూ. 21 వేల నోట్లతో దుర్గామాత అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలంకరించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రిలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మెంతుల రమేష్, హంస రాజు, కంకల రాజు, కంకల మల్లయ్య, మాధవి తదితరులు పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు పాల్గొని దుర్గామాత అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు



చెన్నారావుపేట అక్టోబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో ఆదివారం దుర్గాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో నాలు గవ రోజు దుర్గాదేవి అమ్మవారిని లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం పరికిపండ్ల సాయి ప్రియ చంద్రశేఖర్ దంపతులు పూజలో కూర్చున్నారు. ఈ సంద ర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచోజు మనోజ్ కుమార్, పాల్గొన్నారు.

# కొండా మురళిని కలిసిన దసరా ఉత్సవ సమితి



కాశిబుగ్గ 06 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి దుపం సంపత్,సముద్రాల పరమేశ్వర్, బయ్య స్వామి, ఓని భాస్కర్, ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కలిసి వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి మాజీ ఎమ్మెల్సీ శాలువాతో సత్కరించి బొకే తో అభినందించారు.

కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితితో మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి (పద్మ నగర్ ) చెరువు ప్రాంతంలో నిర్వహిస్తున్న బతుకమ్మ, రావణాసురవధ, దసరా వేడుకలు చాలా కనువిందులాగా ఉంటా యనారు. ఉత్సవ సమితి కోరిక మేరకు కార్యక్రమా నిర్వహణ కొరకు కావలసిన పనులు ఏర్పాట్లకై మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఉర్సు రంగలీలా మైదానం లాగా ఇక్కడ కూడా పూర్తి ఏర్పాటు చేయాలని పనులు వేగవంతం చేయాలని కమిషనర్ ను కోరినారు. ఉత్సవ సమితికి పూర్తి సహాయ సహకారం అందించి కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడుతానని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్య స్వామి, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్, వర్కింగ్ ప్రిసెండెంట్ గుల్లపల్లి రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్, చిలువేరు శ్రీనివాస్, రాచర్ల శ్రీనివాస్, గోరంట్ల మనోహర్, మీసాల ప్రకాష్, సిద్దాజు శ్రీనివాస్, ఎరుకల రఘునారెడ్డి, దాసరి రాజేష్, అంబి సాంబరాజు, ఓం ప్రకాష్ కొలారియా, సిలువేరు థామస్, కూచన రవీందర్,గుర్రపు సత్యనారాయణ, ములుక సురేష్, రామ యాదగిరి, సింధం చంద్రశేఖర్, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బొల్లం శివ ఆధ్వర్యంలో మహాన్నదానం

గీసుగొండ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ధర్మారం గ్రామంలో శ్రీ నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ నాయకులు బొల్లం శివ సౌజన్యంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా దుర్గామాతా అన్న పూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు భరత్,సునీల్, భరత్, నవీన్, బంటి, అనిల్, బొల్లంరాకేష్ ,రాహుల్, రాజశేఖర్, వేణు, మహేష్, మధు ,నవయుగ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ విజయచందర్ రెడ్డి



గీసుగొండ మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్(6):(సంగెం) మండలం లోని నల్లబెల్లి గ్రామ బూత్ అధ్యక్షులు చిర్రబాబు తమ్ముడు చిర్ర శ్రీను కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్,గోనె ముకుందం,కాగితాల సాయికుమార్, సుమంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చింతకుంట్ల నరేందర్ రెడ్డి ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్6,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని 6వ వార్డులో కేసోజు సత్తమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా ఎంపీటీసీల ఫోరంమాజీ మండలాధ్యక్షుడు గన్ను నర్సింహులు బాధిత కుటుంబాన్ని పరామర్శించిదశ దిన ఖర్మ కార్యక్రమానికి సంబంధించిన కిరాణం సామాన్లు అందజేశారు.

## మంత్రిని పరామర్శించిన జిల్లా కాంగ్రేస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి అక్టోబర్6 సూర్య : తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటివల ఆనారోగ్యం తో మరణించగా వారి నివాసానికి వెళ్లి మంత్రి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా కాంగ్రేస్ నాయకులు ఎంపి పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కు సంబంధించిన పలు విషయాల ను మంత్రి తో కలిసి చర్చించారు.

## 200 లీటర్ల గుడుంబా పట్టివేత



వాజేడు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని 163వ జాతీయ రహదారిపై వాజేడు ఎస్సై హరీష్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 200 లీటర్ల గుడుంబా ఉన్నట్లు గుర్తించారు . వెంటనే వారిని విచారించగా శంకర్ రాజు పల్లి గ్రామానికి చెందిన ఆత్కూరి రవి ఆత్కూరి నాదు ల తెలియడంతో అదుపులోకి తీసుకొని విచారించగా చతిస్గఢ్లోని తార్లగూడెం నుంచి తీసుకొని వస్తున్నట్లు తెలియజేయడంతో 200 లీటర్ల గుడుంబా మరియు ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

## బతుకమ్మ వేడుకలకు ఎల్ఈడీ లైట్లు ఎలక్ట్రికల్ సామాను వితరణ



జఫర్ గడ్, మండలం లోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్ సద్దుల బతుకమ్మ వేడుకకు ఎల్ఈడి లైట్లు తోపాటు 15 వేల రూపాయల విలువైన ఎలక్ట్రికల్ సామాను గ్రామపంచాయతీ అధికారులకు అందజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుజ్జరి రాజు ,గ్రామ పంచాయితీ కార్యదర్శి కన్నా హరీష్ , మాజీ ఉప సర్పంచ్ ఎండి షరీఫ్ ,గద్ద కొమురయ్య, లోకినీ సాయిలు, చిట్టి మల్ల కృష్ణమూర్తి, రాయపర్తి రాజకుమార్ ,వడ్లకొండ వెంకన్న, మాచర్ల మహేందర్, కొంత ఎల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా నవరాత్రి వేడుకలు



### నాలుగవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనం

### మహా అన్నదానం నిర్వహించిన

### కొంపెల్లి ప్రదీప్ రెడ్డి దంపతులు



వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య: మండల వ్యాప్తంగా మారుమ్రో గుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. వెంకటాపూర్ ,నల్లగుం ట, పాలంపేట ,కేశవపూర్ మరియు వివిధ గ్రామాలలో ప్రతిష్టించిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం గావించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని బంగారు వర్ణ రూపం కలిగిన చీరతో అలంకరించి, నైవేద్యం సమర్పించారు. శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చే సమయంలో పరమేశ్వరుడు త్రిపురేశ్వరుడుగా, అమ్మవారు త్రిపుర సుందరి దేవిగా పూజలు అందుకుంటారని తెలిపారు. భక్తులు శ్రీ లలితా సహస్రనామ పారాయనం విశేషంగా చేయాలని భక్తులకు సూచించారు. బ్రహ్మ ,విష్ణు, మహేశ్వరులై త్రిమూర్తులకన్న పూర్వం నుండి జగన్మాత ఉంది కాబట్టి త్రిపుర సుందరి అనే నామంతో ఉన్నదని అందుకని అమ్మవారిని త్రిపుర సుందరి అనే నామంతో పిలువబడుతుందని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

#### అన్న ప్రసాద వితరణ

మండల కేంద్రంలో కొలువైన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన కొంపెల్లి ప్రదీప్ రెడ్డి - లక్ష్మి దంపతులు గ్రామ ప్రజలకు మహా నైవేద్యంగా అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అర్చకులు దీవించారు. ఈ కార్యక్రమంలో ముప్పు పుర్నేందర్, పల్నాటి సురేష్,పల్నాటి కోటి స్వామి, చింతిరెడ్డి రమణారెడ్డి పల్నాటి రమేష్ , రాజాలింగేశ్వర్,రాజేష్,హరీష్, ఆదిత్య,సన్నీ, రాఘవేంద్ర చారి, వరుణ్ ,శ్యామ్ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖానాపురం అక్టోబర్ 06,సూర్య మేజర్ న్యూస్ : టీజిటీడబ్ల్యూఆర్ (సైనిక )స్కూల్ అశోక్ నగర్ గ్రామంలో 1998-99 సంవత్సరం,10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అశోక్ నగర్ టీజిటీడబ్ల్యూఆర్ స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. పదవ తరగతి చదివి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా గురువులను ఆహ్వానించి గురువులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువులకు విద్యార్థులకు ఆత్మీయ అలింగనం చేసుకున్నారు. సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో అశోక్ నగర్ స్కూల్లో నిర్వహించుకోవడం మన యొక్క పూర్వజన్మ సుకృతమని వక్తలు కొనియాడారు. ఇక ముందు కూడా మాతోటీ,ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా గురువులు పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో గురువులు మరియు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.గురువులు స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్ టీ.సంపత్ రావు అబ్బా సాయిలు,సోమయ్య మల్లికార్జున, బుచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి,ఉదయ్ కుమార్ అనంత రెడ్డి పూర్వ విద్యార్థులు ఎస్.రవి, గట్టి సారంగపాణి, పన్నీరు యాకయ్య, బాలు నాయకు గుగులోత్ రవీందర్ విజయ్ కుమార్ మోహన్ మోత్య రవికుమార్ అలెం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.









### జిల్లా ఆర్యవైశ్య మహాసభలో పర్వతగిరి మండలం నుండి

## నలుగురికి అవకాశం

పర్వతగిరి (అక్టోబర్ 6 )సూర్యా న్యూస్ : వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీలో పర్వతగిరి మండలంలోని నలుగురి వైశ్యులకు చోటు లభించింది. జిల్లా ఉపాధ్యక్షులుగా దారం పూర్ణచందర్ జిల్లా యూత్ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగాచిదురాల వేణుగోపాల్, జిల్లా విద్యా విభాగం సెక్రటరీగా దుబ్బ విజయ్, జోనల్ చైర్మన్ గాదొడ్డా రమేష్ లను జిల్లా కమిటీ నియమించింది. ఈ మేరకు ఆదివారం వరంగల్ లోని గోల్డెన్ గార్డెన్స్ లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర నాయకుల చేత ప్రమాణస్వీకారం చేశారు. ఆర్యవైశ్యుల ఉన్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో విధిగా పాల్గొని విజయవంతం చేస్తామని నూతనంగా నియమించబడ్డ సభ్యులు తెలిపారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈటల నోరు

## అదుపులో పెట్టుకొని మాట్లాడు



కాశీబుగ్గ 06 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఈటెల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మండిపడ్డారు నగరంలోని 14 వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో నియంతలు శాడిస్టులు, సైకోలు ఎవరో దేశ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. 25 రోజుల్లో 18 వేలకోట్ల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డిని సైకో అంటే అన్నం పెట్టే రైతులను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు పట్టం కడుతున్న మోదీని ఏమని పిలవాలో ఈటెల రాజేందర్ చెప్పాలన్నారు.గుజరాత్ సబర్మతి రివర్ ఫ్రంట్ లో ఇండ్లు కోల్పోయిన 1000 కుటుంబాలకు పునరావాసం కల్పించకుండా బిజెపి సర్కార్ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు ఈటల రాజేందర్ చౌకబారు విమర్శలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని అడుప మహేష్ హితువు పలికారు.

### అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత



వాజేడు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని జాతీయ రహదారిపై తెల్లవారుజామున వాజేడు ఎస్సై తమ సిబ్బందితో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకు న్నారు . ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని విచారించగా ఎస్.కె అలీ ఎస్.కె మోయుద్దిన్ లు చతిస్గడ్ రాష్ట్రం నుంచి అక్రమంగా గోవులను నిర్బంధించి హైదరాబాదులోని గోవదశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు .అనంతరం ఆవులను గోసంరక్షణశాల కు తరలించినట్లు ఆ ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# మహాలక్ష్మి మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు

### అమ్మ వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

హనుమకొండ, అక్టోబర్ 06, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి అమ్మ వారు ఆదివారం మహాలక్ష్మి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానంలో దేవి శరన్నవ రాత్రులు ఆదివారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మ వారిని మహాలక్ష్మిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారిని ఉదయం సూర్య ప్రభ వాహనం మీద సావిత్రిగా అలంకరించి సాయంకాలం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా అలంకరించి ఊరేగించారు. ఆదివారం కూడా కావడంతో దేవాలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మ వారిని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు



భక్తలను ఎంతగానో అలరించాయి.





# వయోవృద్ధులను చిన్నపిల్లలతో సమానంగా చూసుకోవాలి



### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

కాజీపేట ,అక్టోబర్ 06 మేజర్ న్యూస్: వయోవృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం కాజీపేట రెహ్మత్ నగర్ లోని సీఎస్ఐ చర్చి 77సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వయోవృద్ధుల సన్మాన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెహ్మత్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు





నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కన్న తల్లిదండ్రులను, వయో వృద్ధులను చిన్న పిల్లల వలే జగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారిని మరింత శ్రద్ధగా చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆ ప్రభువు దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలని, సంతోషమైన, ఆనందకరమైన జీవితాన్ని ఆస్వాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9న ఛలో కలెక్టరేట్



## అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట తప్పుతున్న సీఎం రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు

## డీఎస్సీ నియామకాలను నిలిపివేయాలి

## ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మాదిగ

కమలాపూర్ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిర్వహించిన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో సుప్రీంకోర్టు తీర్పు మాదిగలకు అనుకూలంగా వెలువరించిందని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు రాష్ట్రాలకే అధికారం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆ తీర్పు వెలువడిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేయడంలో మా ప్రభుత్వం ముందు ఉంటుందని అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఉద్యోగ నియామకాలు చేస్తామని గుర్తు చేశారు. వర్గీకరణ పై స్పష్టమైన హామీ ఇస్తూ ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటానని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి డీఎస్సీ నియామకాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాదిగల పట్ల తన వైఖరిని మరోసారి నిరూపించారని ధ్వజమెత్తారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 9న హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమంలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల అధ్యక్షుడు పోడేటి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు రవీందర్ మాదిగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు నదునూరి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇసం పెల్లి రమేష్ మాదిగ, అంకిళ్ల రాజమల్లు మాదిగ, భూమయ్య, గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ నవీన్ రావుకు బహుజన సాహిత్య అవార్డు

## అభినందనలు తెలిపిన గ్రామస్తులు

కాటారం, అక్టోబర్ 06, మేజర్ సూర్య న్యూస్: బహుజన సాహిత్య నేషనల్ అకాడమీ సభ్యులు కాటారం మండలం రేగులగూడెం మాజీ సర్పంచ్, దేవరాంపల్లి గ్రామస్తులు అయిలేని నవీన్ రావును తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఆదివారం జరిగిన ఎనిమిదవ ఇంటర్నేషనల్ అవార్డు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేకులగూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు ను బహుజన సాహిత్య అకాడమీ స్టేట్ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ, సినీ డైరెక్టర్ ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. 8వ ఇంటర్నేషనల్ అవార్డు కార్యక్రమం లో నవీన్ రావు మాట్లాడుతూ బహుజన సాహిత్య, బహుజన ఐక్యతకు పెద్దపీఠ వేస్తూ, అన్ని వేళలో కృషి చేస్తానని పేర్కొన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతిలో తన సన్మానం చేయడం గొప్ప అవకాశం గా భావిస్తున్నానని తెలిపారు. బహుజన సాహిత్య అవార్డు అందుకున్న సందర్భంగా దేవరాం పల్లి గ్రామస్తులు నవీన్ రావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తెప్పల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కీ,శే 'మాడుగురి పోతరాజు-రాజేశ్వరమ్మ గార్ల జ్ఞాపకార్థంతో

# నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవం



## రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య

ఏటూరునాగారం, అక్టోబర్06(మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం మండల కేంద్రంలో కీర్తిశేషులు మడుగురి పోతరాజు -రాజేశ్వరమ్మ ల జ్ఞాపకార్థంతో పీఆర్ ఆర్ యూనిటి చారిటీ ట్రస్ట్ గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క తనయుడు రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిధిలుగా ఆదివారం విచ్చేసి ట్రస్ట్ అండ్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు గ్రామ సర్పంచ్ ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసి, కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘమైన ప్రయాణం చేసి, రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకుని, ఏజెన్సీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కి బలమైన పునాదులు వేసి,మారుమూల ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడిన, ప్రజానాయకుడు కీ, శే మాడుగురి పోతరాజు -రాజేశ్వరమ్మ ల పేరుతో పీఆర్ ఆర్ (మాడుగురి పోత రాజు రాజేశ్వరమ్మ) యూనిటీ అండ్ చారిటీ ట్రస్ట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య ముఖ్యఅతిథులుగా విచ్చేసి నూతన ట్రస్ట్ గ్రంధాలయాన్ని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించి అభినందించారు.

ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్,మాడుగురి ప్రసాద్, ముక్కెర లాలయ్య, ఎండి వలియాబీ సలీం,మండల ఉపాధ్యక్షులు ఈసం నర్సయ్య,యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్వ సాయి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, బండారి లక్కీ, ఎండీ పరుక్, ముస్తఫా, ఎండీ అలీ,వలస తిరుపతి,వెలగందుల మాధవ్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, సద్దాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# వీధి కుక్కలకు అడ్డాగా మారిన వర్ధన్నపేట బస్ స్టాండ్

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### నిమ్మకు నిరైతినట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్

### చరవాణిలో మున్సిపల్ కమిషనర్ ను సంప్రదించగా

### పొంతనలేని సమాధానం చెపుతున్నా వైనం



వర్ధన్నపేట అక్టోబర్ 06(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట కేంద్రంలో దాదాపు 8 నుంచి 10 కుక్కలు పట్టణంలోని బస్ స్టాండ్ ను స్థావరంగా చేసుకొని ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి బస్సు దిగే వారిని,ఎక్కే వారిని వెంబడిస్తూ ఉండడంతో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్న ప్రజలు ఆహారం దొరకకపోవడంతో బస్ స్టాండ్ లో సేద తిరుతున్న ప్రయాణికుల చెప్పులు ఎత్తుకెళుతున్న శునకాలు. వీధి కుక్కల సంరక్షణ కేంద్రం అంటూ కేవలం ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు మున్సిపల్ అధికారులు,కానీ ఎక్కడి కుక్కల అక్కడే ఉన్నాయని అధికారుల పట్ల పట్టణ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కుక్కల నియంత్రణ కొరకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ఫోన్ లో మున్సిపల్ కమిషనర్ నీ అడగగా నేను మళ్ళీ ఫోన్ చేసి మాట్లాడుతా అని దాటవేసిన కమిషనర్ అనేక సార్లు వీధి కుక్కల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా ఎటువంటి చర్యలు తీసుకొని మున్సిపల్ అధికారులు బాధ్యత తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులే ఏమి పట్టనట్టు,అసలు అది మా పనే కాదన్నట్టు వ్యవహరిస్తే ఇంకెవరు బాధ్యత తీసుకుంటారని మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల సమస్య నుండి ప్రజలకు విముక్తి కలిగిస్తారో,లేదా ఎప్పటి లాగే మాకేంది అని చూస్తూ ఊరుకుంటారో వేచి చూడాలి అని స్థానికులు వాపోతున్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు




రాయపర్తి అక్టోబర్ 6 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో 2007.. 2008 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ వేడుకలను నిర్వహించారు 16 సంవత్సరాల క్రితం ఆ బడిలో చదివిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై వచ్చి ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని తమ యొక్క చిన్ననాటి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు ఒకరికొకరు ఆలిగనం చేసుకొని తమ యొక్క తోటి విద్యార్థులతో వారి యొక్క కష్టసుఖాలను తెలుసుకున్నారు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు భాస్కరరావు సత్యనారాయణ సమ్మయ్య కృష్ణమూర్తి గార్లను ఘనంగా సన్మానించి వారి యొక్క ఆశీస్సులు పొందారు అనంతరం విందు భోజనాలు ఆరగించి సంతోషంగా గడిపారు అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగి కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సందీప్ బాబు భాస్కర్ రాజశేఖర్ రాధిక సంధ్య మానస కోమల తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుగొండ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని మరియపురం గ్రామంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో 1999-2000 మిలీనియం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులందరిని ఘనంగా సన్మానించారు.అనంతరం పాఠశాలలో ఆవరణలో మొక్కలు నాటి 100 కుర్చీలు బహూకరించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆకాశవాణి వ్యాఖ్యాతల సంఘం నూతన కమిటీ ఎన్నిక

### రెండోసారి అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ మోటె చిరంజీవి,అర్షం సదానందం





హనుమకొండ, అక్టోబర్ 06, మేజర్ న్యూస్: ఆకాశవాణి వరంగల్ జిల్లా వ్యాఖ్యాతల నూతన సంఘాన్ని అదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ లో గల నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఎన్ను కున్నారు. ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ పసుల ఎల్లయ్య వ్యవహరించగా నూతన అధ్యక్షుడుగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా అర్షం సదానందం,కోశాధికారిగా డా. పి. శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులుగా గాదె శ్యామ్, బి. చైతన్య, సి.స్వప్న ,సహాయ కార్యదర్శులుగా ఏం.స్రవంతి, కే. రామకృష్ణ చారి,గౌరవ అధ్యక్షులు గా పల్లె నాగేశ్వరరావు,గౌరవ సలహాదారులుగా డాక్టర్ పి.ఎల్లయ్య,డాక్టర్ మగ్దూం, వాణి శ్రీ,కృష్ణ,డా.డి.చంద్రశేఖర్ రావు, ప్రచార కార్యదర్శులుగా సందెల కిషోర్, గడ్డం శోభారాణి, సాంస్కృతిక కార్యదర్శులుగా బి.సుమలత,జె. శ్రీనివాస్, సమన్వయకర్తలుగా కే.భాగ్య, జీ.వాణి, కార్యవర్గ సభ్యులుగా డా.ఎం. శ్యామల,జి.స్వాతి,కేదారి, సంధ్యారాణి ,సతీష్ లు ఎన్నికయ్యారు. రెండవసారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా డాక్టర్ మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం ఎంపికైనందుకు అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్సీ కోదండరాం కు వినతుల వెల్లువ



నర్సంపేట అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య):ఎమ్మెల్సీ కోదండరాం కు వివిధ రంగాల,ప్రముఖుల నుండి ఆదివారం వినతుల అందించి సమస్యలకు పరిష్కారం చూపాలనికోరారు.పట్టణంలోని స్థానిక సిటిజన్ ఫంక్షన్ లో జరిగిన తెలంగాణా ఉద్యమ కారుల సదస్సు కు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ప్రైవేట్ కళాశాలల ఆధ్వర్యంలో గత ప్రభుత్వం విడుదల చేసిన ఉపకార వేతనాలు ప్రభుత్వం దగ్గర టోకెన్లు వచ్చి ఆగి ఉన్నవని,దాదాపు సంవత్సరమైన మా పరిస్థితి పెనంలో నుండి పొయ్యిలో పడ్డట్లుగా తయారైనదని ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు జీజుల సాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాం కు వినతి పత్రం అందించారు. కొంతమంది ప్రైవేటు కళాశాల మేనేజిమెంట్లు ఒత్తిడికి గురై హార్ట్ అట్టాక్ లకు గురి కాగా మరికొంత మంది ఆత్మహత్య లకు పాల్పడ్డారని, ఇలాంటి స్థితి ఇలాగే కొనసాగితే ఎంతో మంది అత్యహత్యలకు ఈ ప్రభుత్వం కారకురాలవుతుందని, గత 3 ఏళ్లుగా పెండింగ్ బకాయిలను చెల్లించేలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ల బాధ్యులు మాచర్ల రమేశ్ గౌడ్, సాంబరాతి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**మెడికల్ కళాశాల, హాస్పటల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించాలి ..**

పట్టణంలోని మెడికల్ కళాశాల, హాస్పటల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించాలని పిఓడబ్లు, పీ వైఎల్ , పీడిఎస్ యూ సంఘాల ఆధ్వర్యంలో కోదండరాం కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూలక్కా మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం చేసినటువంటి మెడికల్ కాలేజీ, హాస్పటల్లో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నాయకులు ఎలకంటి రాజేందర్, గుర్రం అజయ్ ,సౌజన్య సంధ్య ,రమ, శాంతి ,కల్పన, రజిత తదితరులు పాల్గొన్నారు.



## కొంగల జలపాతంలో యువకుడు గల్లంతు



వాజేడు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగాల జలపాతం లో యువకుడు గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది .స్థానికుల కథనం ప్రకారం బి. అభినవ్(17 )ఘట్కేసర్ యూనివర్సిటీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి మేడ్చల్ కు చెందిన యువకుడిగా తెలియజేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## సంతాన లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాత



రాయపర్తి అక్టోబర్ 6 (మేజర్ న్యూస్ సూర్య) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం సంతానలక్ష్మి అవతార రూపంలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో భక్తులు సంతాన లక్ష్మి అవతారంలో ఉన్న దుర్గామాతకు పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించి తీర్థప్రసా దాలు భక్తులకు అందించారు పాడి పంటలతో పచ్చని పైరులతో గ్రామాలు అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గామాతను వేడుకున్నట్లు భక్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు జయశ్రీ ప్రభాకర్ గిరక కేశవ్ గాదే రాజు గిరుక హర్షవర్ధన్ అశోకు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ని అప్పగించిన పోలీసులు




చిట్యాల, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: మండలంలోని గిద్దెముత్తారం గ్రామానికి చెందిన కట్ల సారయ్య కు చెందిన సెల్ ఫోన్ ను స్థానిక పోలీసులు అప్పగించారు. బాధితుడు గత మే నెలలో తన కిరాణం షాపు లో పని చేస్తూ ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఫోన్ ని దొంగలించారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు సి ఈ ఆర్ పోర్టల్ ద్వారా ఆదివారం మొబైల్ ను కట్ల సారయ్యకి పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పారు. బాధితుడి మొబైల్ ఫోను సాంకేతిక ద్వారా వెతికి పట్టి కృషి చేసిన మహిళా కానిస్టేబుల్స్ కోమల, అమ్మటి మమత, లాల్ సింగ్ లను ఎస్ఐ శ్రవణ్ కుమార్ అభినందించారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ఉంటుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్యాల టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన 77 మంది లబ్ధిదారులకు రూ. 26.70 లక్షల సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య నారాయణరావు మాట్లాడుతూ పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్భాందవునిలా ఆదుకుంటుందని తెలిపారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరా గా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రాం నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, గడ్డం కొమరయ్య, దబ్బెట అనిల్, గజ్జి రవి, గంగాధరి రవీందర్, జాలిగపు భద్రయ్య, సర్వ శరత్, నేరెళ్ల సమ్మయ్య, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండల నాయకులు పాల్గొన్నారు.







# గీసుగొండలో శంకర్ దాదాలు

## దుర్గామాతను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య



కాజీపేట అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోనికాజీపేట 62వ డివిజన్ రహమత్ నగర్ లో గల వెంకటేశ్వర కాలనీలో పాకారాజయ్య యుత్ అసోసియేషన్ అధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ దేవీ నవరాత్రి ఉత్సవాల లో భాగంగా ఆదివారం మహా అన్నదాన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, సౌత్ సెంట్రర్ రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, పాకా వేద ప్రకాష్ యూత్ సభ్యులు, పాకా సాయి ప్రాకాష్, రాజి రెడ్డి, పాము రాజేష్ కుమార్, నా5గుల క్రిష్ణ, ఉదయ, ప్రమోద్, రెడియ నాయక్, కాశీనాథ్, హాజీ, వెంకట్. సంతు, పత్తి, విజయ ప్రాకాష్, రాజన్, సాయిరం, రవి, అవినాష్, కార్తికేయ, హర్షిణి, విశిత, కావ్య, శ్రీలేఖ, హర్షిని, పాయి ప్రాసన్న, కవిత, తధితరులు పాల్గోన్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



మొగుళ్ల పల్లి అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని మొట్లపల్లి గ్రామంలో హనుమాన్ గుడి చైర్మన్ గూడూరు రఘుపతి రెడ్డి . మరియు భజన మండలి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో కనకదుర్గమ్మ శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో నాలుగో రోజు ఆదివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం లో భక్తులకు దర్శనమి స్తున్నారు. హనుమాన్ గుడి చైర్మన్ గూడూరి రఘు పతి రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలు చల్లని చూపు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు ఉండాలని సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో భజన మండలి కమిటి సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



మొగుళ్లపల్లి అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ): మండలం లోని పోతుగల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది అని అన్నారు. పోతుగల్ గ్రామానికి చెందిన రేణిగుంట్ల నికిత ఇటీవల అనారోగ్య దృష్ట్యా సిఎంఆర్ ఎఫ్ కింద అప్లై చేసుకోగా ఆమెకు 25వేల రూపాయల అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, మండల్ నాయకులు మండల రవీందర్ గౌడ్ ,బొల్లపల్లి రాములు, చందర్, తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ వైద్యులపై టీజీఎంసి కొరడా

### మోకాలు నొప్పికి సూది మందు వేస్తున్న వైనం

### రోగుల ప్రాణాలతో చెలగాటం

### యాంటిబయోటిక్,స్టెరాయిడ్ ఇంజెక్షన్స్ వేసుకుంటే కొత్త జబ్బులు

### అర్హత లేనివారు ప్రిస్క్రిప్షన్ రాస్తే మందులు అమ్మద్దు

### పరారీలో నకిలీ వైద్యులు

### ముగ్గురు నకిలీ వైద్యులపై కేసు నమోదు

### పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా. నరేష్ కుమార్

### హెచ్ఆర్డిఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు డా కె. వెంకట స్వామి



గీసుగొండ అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి, మచ్చపూర్ గ్రామాల్లో నకిలీ వైద్యుల పై టీజీఎంసీ అధికారులు దాడులు చేశారు.అర్హత లేకుండా వైద్యం చేస్తున్న ఆర్.ఎం.పి, పి.ఎం.పి లపై కేసులు నమోదు చేశారు. ఎలుకుర్తి లో నకిలీ వైద్యుడు కైలాసం మోకాళ్ళ నొప్పి నివారణకు సూదులు ఇస్తు ప్రజలను మోసం చేస్తున్న సమాచారంతో టీజీఎంసీ బృందం వెళ్ళగా విషయం తెలుసుకొని నకిలీ వైద్యుడు కైలాసం పరారయ్యారు.ఈ సందర్భంగా పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా.నరేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య మండలి అధికారుల ఆదేశాల మేరకు ఎలుకుర్తి, మచ్చపూర్, గిర్నీబావి ప్రాంతాల్లో ఆర్.ఎం.పి , పి.ఎం.పి ల సెంటర్ లపై తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు.ఎలుకుర్తి లోని నకిలీ వైద్యుడు కైలాసం మోకాళ్ళ నొప్పులకు స్టెరాయిడ్ ఇంజెక్షన్స్ వేస్తు మోసం చేసి, ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్నాడని వచ్చిన సమాచారం మేరకు చైర్మన్ డా.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు తనిఖీలకు చేసినట్లు తెలిపారు. హెచ్ఆర్డిఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు డా కె. వెంకట స్వామి నేతృత్వం లోని వైద్య బృందం తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.సమాచారం తెలుసు కున్న నకిలీ వైద్యుడు కైలాసం పరారు అయినట్టు అధికారులు తెలిపారు.మచ్చపూర్ లో వెంకటేశ్వరా మెడికల్ స్టోర్స్ లో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి నకిలీ వైద్యుడు మధు కుమార్ ప్రభుత్వ అనుమతి లేకుండా,చట్ట విరుద్ధంగా బెడ్స్ ఏర్పాటుచేసి యాంటిబయోటిక్, స్టెరాయిడ్ ఇంజక్షన్ ఇస్తున్నట్టు తగు ఆధారాలు సేకరించారు.అనంతరం గిర్నీబావి ప్రాంతంలో ఫస్ట్ సెంటర్ నిర్వాహకుడు గురుస్వామి,విశాలాక్షి మెడికల్ స్టోర్స్ , సోమనాథ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో నకిలీ వైద్యుడు శ్రీరామోజు శ్రీనివాస్ చట్ట విరుద్ధ చర్యలు నిర్వహిస్తునట్టు డా. నరేష్ కుమార్ తెలిపారు.గిర్నీబావి లో మరో నకిలీ వైద్యుడు ఎ.రాజు సెంటర్ తాళం వేసి పరారైనట్టు గుర్తించారు.ఈ ముగ్గురు నకిలీ వైద్యుల పైన ఎన్ఎంసి చట్టం 34,54 ప్రకారం దుగ్గొండి, గీసుగొండపోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.ఆర్.ఎం.పి , పిఎంపి లు డాక్టర్లు కాదని,వారు ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలనిఅలా కాకుండా ప్రెస్కిప్షన్స్ రాయడం, డాక్టరు అని బోర్డు పెట్టడం, యాంటిబయోటిక్, స్టెరాయిడ్ ఇంజెక్షన్స్ ఇవ్వడం, సెలైన్లు పెట్టడం, బెడ్స్ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం అని,పరిధి దాటి వైద్యం చేసి ప్రజరోగ్యంతో చెలగాటం ఆడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని, ప్రజలు కూడా నకిలీ వైద్యుల వద్దకు వెళ్లి అవసరం లేని ఇంజెక్షన్స్ వేసుకొని లేని జబ్బులు తెచ్చుకోవద్దని,ఎలాంటి శాస్త్రీయత లేకుండా యాంటిబయోటిక్, స్టెరాయిడ్ ఇంజెక్షన్స్ వేసుకుంటే దీర్ఘ కాళిక జబ్బులు షుగర్, బీపీ, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి సమస్యలు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు.హెచ్ఆర్డిఏ జిల్లా అధ్యక్షులు డా. కె.వెంకటస్వామి మాట్లాడుతూ మెడికల్ స్టోర్ నిర్వాహకులు సైతం క్వాలిఫైడ్ డాక్టర్ ప్రెస్కిప్షన్ లేకుండా షెడ్యూల్ యెచ్ డ్రగ్స్ అమ్మరాదని, నకిలీ వైద్యులు సూచించే మందులు అసలు అమ్మరాదని లేనిచో డ్రగ్ కంట్రోల్ అథారిటీ తీసుకునే చర్యలకు బాధ్యత వహించాలని అన్నారు.







## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పర్వతగిరి (అక్టోబర్6) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలో జిల్లాపరిషత్ సెకండరీపాఠశాల 2014- 2015 పదవ తరగతి బ్యాచ్ పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలోపూర్వ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో సుమారు 40 మందిపాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి వారి యొక్క పాత జ్ఞాపకాలనుస్మరించుకుంటూస్కూల్ పిల్లల్లాగా మారిపోయారు.విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకున్నారు. ఆటలు పాటలతో అలరించారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. స్నేహితులకు ఆపదలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వచ్చిన ప్రతి ఒక్కరు ఆత్మీయ విందు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు బొట్ల శ్రావణ్, లోకేష్, మొగిలి, ఎండి హైమద్ భాషా, జుబేద్, హరీష్, రాజు, మధు, భరత్, శ్రావణ్, మానస, అభేద, మంజుల, దివ్య,సంధ్య, జ్యోతి, శిరీష, అనూషా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్ఎం కొత్తపల్లిలో సేఫ్టీమోకులపై శిక్షణ



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి మండలం లోని ఎస్ఎం కొత్తపల్లి సోలిపేట తాటి వనంలో ఆదివారం గీతా కార్మికులకు సేఫ్టీ మోకుల వినియోగంపై శిక్షణ నిర్వహించారు. తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ మోకు కిట్లను ఎలా ఉపయోగించాలనే అంశంపై ఎక్సైజ్ ఎస్సై రబ్బాని, ప్రభుత్వ అధికారుల లు గీత కార్మికులకు వివరించారు.ఈ కార్యక్రమంలోఎస్ఎం కొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు ఆరెల్లి రఘుపతి గౌడ్, ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ గౌడ్, కేజీ కేసు జిల్లా అధ్యక్షులు బత్తిని శివ శంకర్ గౌడ్, కొండపాక సాంబయ్య గౌడ్, గడ్డం రామచందర్ గౌడ్ గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన మురళి నాయక్ జన్మదిన సంబరాలు



ఇనుగుర్తి, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ పుట్టిన రోజుకు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే మండలానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తెస్తానని హామీ ఇచ్చారు. గత కొద్ది రోజుల క్రితమే మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు విషయంపై కలవవగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఎల్లవేళలా నా వెన్నంటూ ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. అదేవిధంగా ఇనుగుర్తి మండలాన్ని మూడో కన్నులాగా భావించి అనునిత్యం ఇనుగుర్తి సంక్షేమానికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కురెల్లి సతీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,మండల మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత,కొట్టం మహేందర్ రెడ్డి,గంజి శ్రీనివాస్ రెడ్డి,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు నాయక్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,బైరు అశోక్,మాజీ ఎంపీటీసీలు మామిడి జనార్ధన్,భద్రమ్మ-మీటు నాయక్,భూక్య సూర్య నాయక్,మండల నాయకులు,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



డోర్నకల్ అక్టోబర్ 06: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కనక దుర్గమ్మ మండపం వద్ద ఆదివారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు రామ్మూర్తి ప్రత్యేక పూజలు చేశారు. ఆడపడుచులంతా కలిసి భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమాన్ని చేసుకున్నారు. తరువాత తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దీనితో మండపం వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటి వారు, యువత పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గా దేవి







## ఘనంగా మహా చండీయాగం

కేసముద్రం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ కేసముద్రం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీ సాయిబాబా మందిరంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దుర్గామాత శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమీయగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అంగరంగ వైభవంగా మహా చండీయాగం నిర్వహించగా తేరాల శ్రీనివాస్,మంచన శ్రీనివాస్,వెలిశాల నాగరాజు,బుద్ధ అశోక్, బచ్చు అశోక్, భోజన పల్లి సత్యనారాయణ,కర్ర మధుసూదన్ రెడ్డి దంపతులతో పాటు పలువురు దంపతులు హెూమంలో పాల్గొన్నారు. సాయంత్రం నిత్య పూజ కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన యాజ్ఞీకులు సౌమిత్రి హేమంత్ కుమార్ ఆచార్యులు, సముద్రాల సాకేత్ స్వామి ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తుండగా, ఆయా కార్యక్రమాలలో తేరాల వీరభద్రం,ఓలం బుచ్చిలింగం,ఓలం శ్రీనివాస్,ఓలం చంద్రశేఖర్, ఓలం గోవర్ధనగిరి, ఓలం కృష్ణమూర్తి, బిజ్జాల ప్రభాకర్,తవిడిశెట్టి సుధాకర్, తౌనుపునూరి వెంకటేశ్వర్లు (గిరి గిరి), ఓలం రమేష్, తేరాల శ్యామ్ కుమార్, బిజ్జాల వెంకటేశ్వర్లు, నాగనబోయిన వెంకటేశ్వర్లు,తేరాల సమ్మయ్య,మాణిక్య రాజేష్,రేణికుంట్ల శ్రీకర్ తోపాటు భారీ సంఖ్యలో మహిళా మణులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడాలి

### -సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి

కేసముద్రం,అక్టోబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య):ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతర పోరాటాల ద్వారా ముందుకు సాగాలని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం కేసముద్రం టౌన్ శాఖ మహాసభ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసముద్రం టౌన్ శాఖ మహాసభ చాగంటి కిషన్ అధ్యక్షతన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని బొబ్బల యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో కుల ,మతాల చిచ్చును రేపి ప్రజలను చీల్చి తమ పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు. ఈ దేశ లౌకిక వ్యవస్థను ,సమగ్రత సమైక్యతలను కాపాడడంలో కమ్యూనిస్టులుగా మన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. అనంతరం టౌన్ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం అయినది, సిపిఎం పార్టీ కేసముద్రం టౌన్ శాఖ కార్యదర్శిగా జల్లే జయరాజును



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సిపిఎం పార్టీ మండల కమిటీ కి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు అల్పుగొండ సావిత్ర, కావటి నరసయ్య,గౌడిశాల వెంకన్న,శాఖ సభ్యులు గుగులోతు కేశ్య , సోమారపు ఎల్లయ్య , నీరుటి జలంధర్,లక్ష్మ , లక్ష్మయ్య ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలు





**-ఉత్కంఠ పోరులో పోలీస్ టీం పై విజయం సాధించిన బయ్యారం ప్రెస్ క్లబ్**

**రాణించిన ఎస్ఐ తిరుపతి**

**-చివరి దశలో చేతులెత్తేసిన పోలీస్ టీం..**

**-విజయ దుందుభి మోగించిన బయ్యారం ప్రెస్ క్లబ్**

**-మ్యాచ్ అనంతరం డీజే డాన్స్ లతో ఆడి పాడిన పోలీస్ మరియు మీడియా బృందం**

**-క్రీడల్లో గెలుపోటములు సహజం**

**-క్రీడలు ఆహ్లాదకరమైన స్నేహం భావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయి.**

**-గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్**

బయ్యారం అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకేన్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినాన్ని పురస్కరించుకొని గార్ల మండల పరిధిలోని శ్రీ వేట వెంకటేశ్వర ఆలయ క్రీడ ప్రాంగణంలో గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ భూక్య రవికుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా మొదట గార్ల ప్రెస్ క్లబ్ పై మొదటి మ్యాచ్ ను ఆడి విజయం సాధించిన పోలీస్ శాఖ తదుపరి ఫైనల్లో బయ్యారం ప్రెస్ క్లబ్ తో తలపడి హోరా హోరి పోరు కొనసాగించారు, ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో చివరకు బయ్యారం ప్రెస్ క్లబ్ పోలీస్ టీం పై అద్భుత విజయాన్ని సాధించి బహుమతిని ఎగరేసుకో పోయింది. ఈ టోర్నమెంట్ ఆసాంతం అద్భుతంగా రాణించిన బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ కోగిల తిరుపతి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఎంపిక అయ్యారు. ఫైనల్లో అద్భుత విజయాన్ని చేజిక్కించుకున్న బయ్యారం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ ను గార్ల బయ్యారం సిఐ రవికుమార్ వారిని అభినందించారు అనంతరం వారు మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు స్నేహపూర్వకంగా మరియు ఆహ్లాదకరమైన స్నేహం భావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని వారన్నారు. టోర్నమెంట్ ఆసాంతం చక్కగా రాణించిన బయ్యారం మీడియా మిత్రులను అభినందిస్తూ మొదటి బహుమతి ప్రధానోత్సవం చేశారు. అలాగే మరికొన్ని విషయాలను ప్రస్తావిస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో ఈ క్రీడలు నిర్వహించి వారికి నివాళులర్పిస్తామని అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సర్కిల్ లో ఈ క్రీడలు నిర్వహించామని వారు తెలియజేశారు. అనంతరం క్రీడలు ముగింపులో భాగంగా గార్ల బయ్యారం రెండు మండలాల మీడియా మిత్రులు సరదాగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సందడి వాతావరణాన్ని నెలకొల్పారు భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని క్రీడా టోర్నమెంట్ నిర్వహిస్తామని అందులో నాణ్యమైన ఆటగాలను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తామని వారు తెలియజేశారు....

## ఉద్యోగ నియామకాల్లో మాట తప్పిన ప్రభుత్వం

**-ఏం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పోలపాక ఎల్లయ్య మాదిగ**



దంతాలపల్లి అక్టోబర్06(సూర్యమేజర్ న్యూస్ )మండలం అక్టోబర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని ఎమ్మార్పీఎస్ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పూలేపాక ఎల్లయ్య మాదిగ అన్నారు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిడతపల్లి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల మహబూబాద్ జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ఇకనై నా వర్గీకరణ ప్రక్రియను అమలు చేయాలని కోరారు మందకృష్ణ మాదిగా ఉద్యమ స్ఫూర్తితో త్యాగ,ఫలితంగా వచ్చినటువంటి వర్గీకరణను అమలు చేయకుండా జాప్యం చేయడం సమంజసం కాదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పంతం విజయేందర్, వెంకట మల్లు సురుగు వెంకన్న ఎస్.ఆనందరావు,రమేష్ ,వెంకన్న,శ్రీను

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని పూజలు నిర్వహించారు



పెద్ద వంగర అక్టోబర్ 06సూర్య మేజర్ న్యూస్ పెద్ద వంగర మండలం వడ్డె కొత్తపల్లి గ్రామ దేవతలకు టెంకాయలు కొట్టి పూజలు చేసినారు గత కొద్ది రోజుల క్రితం తొర్రూరు పట్టణంలో కాసం బట్టల షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదవశాత్తు గాయపడిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఈరోజు వడ్డే కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్ మరియు పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ దేవతలైన శ్రీ దుర్గా మాతకు మరియు రేణుక ఎల్లమ్మ కు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకన్న. జాటోత్ వెంకన్న ,ముత్తినేని వెంకన్న,పల్లపు శ్రీనివాస్ మాలే మోహన్ రావు ముత్తినేని సోమేశ్వర్,శివరాత్రి సంపత్ కుమార్ భాష బోయిన యాకన్న, మరియు పార్టీ కార్యకర్తలు మా లోతు యాకన్న,మాలోత్ శీను పల్లె రాజు మాలోత్ మోహన్ జాటోత్ రవి, బాట, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్సీ రిజర్వేషన్ల కన్నా ముందుడీఎస్సీ ఉద్యోగ నియామకాలు సరికాదు



**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్**

**జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

నెల్లికుదురుఅక్టోబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగలను మోసం చేయడమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిదుప్పెల్లిఅనిల్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లోఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అన్ని రాష్ట్రాల కంటే ముందు అమలు పరుస్తామని అసెంబ్లీలో చెప్పిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేడు ఇలా చేయడం బాధాకరమని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అక్టోబర్ 9న జిల్లా కేంద్రంలో జరగబోయేనిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలోమాదిగలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తూల్ల వివేక్, మందపాటి విజయ్,జిలకర యాలాద్రి,సురేష్, యశ్వంత్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి లో ద్విచక్ర వాహనం చోరీ - యూనియన్ బ్యాంక్ ఎదురుగా



దంతాలపల్లిఅక్టోబర్06(సూర్య మేజర్ న్యూస్): మండలం వేములపల్లి గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి సాలయ్య ద్విచక్ర వాహనాన్ని దంతాలపల్లి యూనియన్ బ్యాంకు ఎదురుగా పెట్టినటువంటి వాహనాన్ని దొంగలించిన సంఘటన పై శనివారం ఉదయం పదకొండు గంటల సమయంలో జరిగింది దుండగుడు విషయంపై బాధితుడు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లోఫిర్యాదు, ఎస్సై పిల్లల రాజు కేసు నమోదు చేసి సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు, ద్విచక్ర వాహనం నెంబరు టిఎస్03 ఈసీ6967 నెంబరుగల వాహనం ఎక్కడైనా కనిపిస్తే దంతాలపల్లి పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్8712656977కు తెలియ జేయాగలరని తెలియజేసారు

## డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేసముద్రం,అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ హాజరై కేక్ కట్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ ను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా కేసముద్రం స్టేషన్, అమీనాపురం,సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయతీల మహిళ సిబ్బందికి,ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముదిగిరి సాంబయ్య,తరాల వీరేష్ యాదవ్, బాదావత్ పవన్, మిట్ట గడుపుల యాకూబ్, జూకంటి కుమారస్వామి, జాటోత్ రమేష్, చిట్ల సంపత్,అజ్మీర రమేష్, కామని కుమారస్వామి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, మాసాడి శ్రీనివాస్,సామ సుధాకర్ రెడ్డి, మందుల కృష్ణమూర్తి, సోమారపు శ్రీరాములు, నరేటి కొమురయ్య, పుల్ల్యి, బోరెడ్డి వీరారెడ్డి, కొయ్యడ అశోక్, మిట్ట గడుపుల మహేందర్, ఏడు నూతల విజేందరరెడ్డి,భూక్య శ్రీనివాస్,వెంకటాచారి, గుగులోతు రాము, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, వేల్పుగొండ ఏలియా తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడాలి



### -సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి

కేసముద్రం,అక్టోబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య):ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతర పోరాటాల ద్వారా ముందుకు సాగాలని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి అన్నారు.ఆదివారం సిపిఎం కేసముద్రం టౌన్ శాఖ మహాసభ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు.కేసముద్రం టౌన్ శాఖ మహాసభ చాగంటి కిషన్ అధ్యక్షతన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని బొబ్బల యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో కుల ,మతాల చిచ్చును రేపి ప్రజలను చీల్చి తమ పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు.ఈ దేశ లౌకిక వ్యవస్థను ,సమగ్రత సమైక్యతలను కాపాడడంలో కమ్యూనిస్టులుగా మన వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు.హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. అనంతరం టౌన్ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం అయినది, సిపిఎం పార్టీ కేసముద్రం టౌన్ శాఖ కార్యదర్శిగా జల్లే జయరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సిపిఎం పార్టీ మండల కమిటీ కి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు అల్వుగొండ సావిత్ర, కావటి నరసయ్య,గొడిశాల వెంకన్న,శాఖ సభ్యులు గుగులోతు కేశ్య , సోమారపు ఎల్లయ్య , నీరుటి జలంధర్,లక్ష్మ , లక్ష్మయ్య ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు





మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ శాసనసభ్యులుఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ పుట్టినరోజు పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోడీసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన కేక్ కట్ ఘనంగా సంబరాలు చేసుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు, అభిమానుల అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు అనంతరం డా.భూక్యా మురళి నాయక్ పై అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య రూపొందించిన పాటను సీడీ నీ డిసిసి అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆవిష్కరించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి నాయక్ సతీమణి ఉమా మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# దంతాలపల్లిలో ఘనంగా దేవి శరన్నవరాత్రులు

### కూష్మాండ రూపంలో దుర్గ భవాని

దంతాలపల్లి,అక్టోబర్ 06(సూర్య మేజర్ న్యూస్):మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం దుర్గ భవాని అమ్మవారు కూష్మాండ రూపంలో దర్శనమిచ్చారు.అమ్మ వారికి ఇష్టమైన నైవేద్యాలు,పట్టు వస్త్రాలు కమిటీ సభ్యులు సమర్పించారు. ఉదయం గణపతి హోమంతో ప్రారంభమైన పూజలు సాయంత్రం 8 గంటలకు ముగుస్తాయని తెలిపారు.కార్యక్రమం లో ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చీకటి మహేష్ గౌడ్, అక్కెర యుగంధర్, తాడ పూర్ణచందర్ రెడ్డి, ఓలాద్రి వెంకట్ రెడ్డి, సుతారపు అర్జున్, చిన్నాల వెంకట్, తాడ అజయ్ రెడ్డి,



అల్లం సాయికుమార్, చిన్నాల ప్రవీణ్, దాసరి మురళి, సరెడ్డి రాణి రెడ్డి,మల్లరాజు ఉమేష్, కారుపోతుల రాములు,నాగిరెడ్డి అనిల్, ప్రొద్దుటూరి అశోక్, భవాని మాలధారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా నవీన్



మరిపెడ,అక్టోబరు 06,మేజర్ న్యూస్(సూర్య):మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరిపెడ మండల అధ్యక్షుడిగా బురహాన్ పురం గ్రామవాసి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు గుగ్గిల్ల నవీన్ కుమార్ ను ఆదివారం నియమించడం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతలు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ మాదిగ,జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు జనక స్వామి మాదిగ,సీనియర్ నాయకులు హనుమకొండ రంగన్న,వంగూరు వెంకటేశ్వర్లు,మిడతపల్లి ఎల్లయ్య, మిడతపల్లి మధు మాదిగలకు ధన్యవాదాలు తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



గూడూరు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఎంపిటిసి టు పరిధిలోగల ఎస్సీ కాలనీలో కొద్ది రోజుల క్రితం. ఆనారోగ్యంతో. మరణించిన మైదం బుజ్జమ్మ టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున మైదం బుజ్జమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరంవారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో. మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాషసీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ నాయక్ టౌన్. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీదురు వెంకన్న సీనియర్ నాయకులు వల్లెపు శ్రీనివాస్. మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య టౌన్ మాజీ అధ్యక్షులు ఏదునూరు వెంకన్న సినీయర్ నాయకులు. బొంత రామన్న. మాలోతు రాజారాం వాంకుడోతు వెంకన్న బోడ సూరయ్య. జేరుపోతుల సాంబయ్యయూత్ యువ నాయకులు నీలం సతీష్ చదవాల వెంకటేశ్వర్లు మేనరాతి వెంకన్న. లు పాల్గొన్నారు

# ఎంత ఎదిగినా పాఠశాలను మరువకూడదు




**- ప్రభుత్వ పాఠశాలలో వసతులకు రూ.2లక్షల విరాళం**

**- ఎల్లంపేట బడికి పూర్వ విద్యార్థుల ఆసరా**

**- 1889-90 విద్యార్థుల ఔదార్యం**

**- అపూర్వ సమ్మేళనంలో ఆత్మీయ దృశ్యాలు**

మరిపెడ,అక్టోబరు 06,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం ఎల్లంపేట ప్రభుత్వ బడిలో విద్యను అభ్యసించి వివిధ ప్రాంతాల్లో స్థిర పడిన జడ్పీఎస్ఎస్ 1989 -90 పూర్వ విద్యార్థులు బడి పట్ల తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బడి అన్ని విధాల దెబ్బతినటంతో తాము చదువుకున్న బడికి చేయూతగా ఉండేందుకు తమ వంతు బాధ్యతగా రూ.2.01లక్షలు విరాళంగా అందించారు.ఆదివారం పూర్వ విద్యార్థులు యల్లంపేట బడిలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.34 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సందర్భంగా అలనాటి గురువులు మేషక్,సట్టు.సోమయ్య,ఎల్లంపేట హెడ్మాస్టర్ భాస్కరరావు మాట్లాడుతూ రక్తసంబంధం కంటే స్నేహ సంబంధం గొప్పదని,ఎంత ఎదిగినా పాఠశాలను మరవకుండా,ఈ బ్యాచ్ విద్యార్థులు ఎదుగుతున్నారని. కొనియాడారు.ఈ సందర్భంగా భారీ వర్షాల కారణంగా ధ్వంసమైన పాఠశాల పునర్నిర్మాణానికి విద్యార్థులు కొండం సత్యనారాయణ రూ.1లక్ష, కొండం రమేష్ బాబు రూ.20 వేలు,బోడ వీరన్న రూ.10వేలు,అజ్మీర భాషా రూ.10వేలు,ఈర్ల వెంకటేశ్వరరావు రూ.10 వేలు,విసంపల్లి నుంచి బ్యాచ్ గా రూ.10 వేలు,గండి శ్రీనివాస్ రూ.5 వేలు,మొత్తం బ్యాచ్ గా రూ.2.01లక్షలు పాఠశాలకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు, వి.రవీందర్,ఎల్ రమేష్,వి.రాము,వి రామచంద్రు,కే గోపాల్, ఎ.దశరథ,బి.మల్సూర్,ఎం బాలాజీ,ఎన్.ముత్తయ్య, అర్జున్ సింగ్,హేమలత, అలివేలు,రాధా జయమ్మ, పద్మ,పి.నరసయ్య,ఎం రమేష్,బి.వెంకన్న, పి.రాములు,టి శ్రీలక్ష్మి, జి జోత్స్న,ఎస్ లక్ష్మి,జి జ్యోతి, ఎం సులోచన,బి అరుణ, ఎం కళావతి,షేక్ యాకుబ్, ఏ శ్రీనివాస్,ఏ అమర్ సింగ్, వి వెంకన్న,ఎన్ వెంకన్న, వెంకటాచారి,ఎస్ రమేష్, వెంకటనర్సు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ లింగంపల్లి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సమ్మయ్య గౌడ్...





**ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదానం చేసిన చిలువేరు సమ్మి గౌడ్**

కేసముద్రం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నాయకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై ఎమ్మెల్యే మురళి నాయక్ కు గజమాల వేసి శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి, గోపాల శ్రీనివాస్ రెడ్డి, కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్ గౌడ్, భాను,పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీ అలంకరణలో కనక దుర్గమ్మ అమ్మవారు ..







మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 06, మేజర్ న్యూస్(సూర్య):దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక వాసవి దేవాలయంలో వాసవి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి భక్తులకు శాఖంబరిగా దర్శనమిచ్చింది ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు తాటిపాముల దుర్గాప్రసాద్ సహా అర్చకులు కౌశిక్ శర్మ నాని మరియు ప్రముఖ వేద పండితులు తాటిపాముల నరసింహమూర్తిచే ఉదయం అమ్మవారి మూలవిరాట్ కు వివిధ పంచామృతాలతో అమ్మవారిని అభిషేకించి అనంతరం చండీ హోమాన్ని అలాగే దుర్గమ్మకు కమిటీ సభ్యులచే వివిధ రకాల కూరగాయలు తీసుకొచ్చి సర్వాంగ సుందరంగా అలంకరించగా విద్యుత్ కాంతులతో రకరకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శాకాంబరీ అలంకరణలో అమ్మవారిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయని అమ్మవారిని ఇలా అలంకరణ చేయడంలో ఉద్దేశ్యం అనగా ప్రకృతిలో అమ్మవారు ఒక భాగం అని అలాగే ఈ అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవడంతో అన్న ప్రసాదాలకు లోటు ఉండదని అన్నారు ఈ కార్యక్రమంలో చౌదవరపు మోహన్ రావు దంపతులు ఇమ్మడి రవి దంపతులు శ్రీరంగం కిషోర్ దంపతులు తదితరులు పాల్గొనగా శాకాంబరి అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవడానికి పట్టణ కేంద్రం నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి దర్శనం చేసుకున్నారు..

# గూడూరులో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలు







గూడూరు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ): ఆదివారం రోజున మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని రహదారి సెంటర్లో ఏర్పాటుచేసిన మురళి నాయక జన్మదిన వేడుక కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కేక్ కట్ చేశారు అనంతరం మండలంలోని అనేక గ్రామపంచాయతీల నుండి ఎమ్మెల్యే అభిమానులు కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించారు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే అభిమానులు రక్తదాన కార్యక్రమానికి విచ్చేసి రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మాలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిట్టే వెంకన్న మండల నాయకులు బీరం శ్రీపాల్ రెడ్డి, మధు, చంటి స్వామి, ఎలమందల శ్రీనివాస్, ఎండి రసూల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుకాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసముద్రంలో బహిర్గతమైన కాంగ్రెస్ వర్గ పోరు

**-ఎమ్మెల్యే జన్మదిన వేడుకల నిర్వహణకు వేరువేరుగా ఏర్పాట్లు**

**-ఓ వర్గం నిర్వహించిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్**

**-మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు హాజరుకాని ఎమ్మెల్యే**

**-అయోమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**

కేసముద్రం,అక్టోబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు బహిర్గతమైంది. మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదినం పురస్కరించుకొని పార్టీలోని ఓ వర్గం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ సెంటర్ లో జన్మదిన వేడుకల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయగా,మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించిన తన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే మురళి నాయక్ హాజరై బర్త్ డే కేక్ కట్ చేశారు. పొట్టి శ్రీరాములు సెంటర్లో మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే మురళి నాయక్ హాజరు కాకుండా పలువురు నాయకులు చూస్తుండగానే ఎమ్మెల్యే తన వాహనంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి గూడూరు వైపు వెళ్లడంతో పార్టీ కార్యకర్తలు అయోమయం చెంది ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో నెలకొన్న వర్గ విభేదాల వల్ల గతంలో పలుమార్లు ఎమ్మెల్యే సీటును కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దం తర్వాత మళ్లీ మానుకోట నియోజక వర్గంలో పాగా వేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, మహబూబాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నారు ఇక తమకేంటి అంటూ కార్యకర్తలు సంతోషంలో ఉండగా ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మండలంలో పార్టీలో బహిర్గతమైన విభేదాలు కార్యకర్తలను ఖంగు తినిపించాయి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ విషయమై దృష్టి సారించి, పార్టీని మండలంలో ఏకతాటిపైకి తెస్తుందా..? లేదా...? అనేది వేచి చూడాల్సిందే మరీ.

# మహిళా సంఘాల సభ్యులకు బతుకమ్మ చీరల పంపిణీ



గూడూరు అక్టోబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ ఆడపడుచులకు దసరా బతు క మ్మ చీరల పంపి ణీకోసం మం డలంలోని ఐటీడీఏ 18 ఏజెన్సీ గ్రామాలకు సెర్ప్ వివోల ద్వారా 3000 చీరలు పంపిణీ చేశామని సి సి కందిక రమేష్ అన్నారు కార్యక్రమంలో డిఆర్డి ఏ వరదయ్య, అకౌంటెంట్ దోసపాటి జ్యోతి, అటెండర్ ఐలయ్య పాల్గొన్నారు.



## ఇసుక లారీలతో అవస్థలు

**-కిలోమీటర్ల మేరా ప్రధాన రహదారిపై లారీలు**

**-ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్లు**

**-పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**



మంగపేట, అక్టోబర్ 6, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో ఇసుక లారీలతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు, కిలోమీటర్ల మేరా ఇసుక లారీలను ప్రధాన రహదారిపై నిలపడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో సైతం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చుంచుపల్లి లక్ష్మీ నరసింహస్వామి సొసైటీ రేజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా లారీలలో లోడింగ్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక లారీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ఏరియాలో నిలపాల్సి ఉన్నప్పటికీ ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేరా నిలుపుతుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంలేదని పలువురు వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక లారీల నుంచి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోని ఇష్టానుసారంగా వ్యవరిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆలయంలో భక్తుల సందడి



మంగపేట, అక్టోబర్ 6, సూర్య (మేజర్ న్యూస్):రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సెలవు దినం కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్టాల నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## భగత్ యుత్ అద్వర్యంలో బతుకమ్మ వేడుకలు

తొర్రూరు అక్టోబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): అంగరంగ వైభవంగా ప్రతి రోజు మహిళ లు అధిక సంఖ్యలో పాల్గోని సప్రదాయ బద్దంగా భక్తితో బతుకమ్మ నీ కోలాటలతో పూజించడము జరుగుచున్నది. పోల్గొన్న మహిళలు పిచ్చమ్మ. సావిత్ర.చంద్రకళ. సరోజన . రాజమణి. సుమతి. రమ్య శిరీష.రవళి.అనూష.మౌనిక. సుప్రియ.శోభ.శైలజ. శోభ .చిన్నారి లావణ్య. మహేశ్వరి . మృధుల . శ్రీకళ. దానమ్మ. యాకమ్మ. మొదలగు వారు. తధితరులు పాల్గొనడము జరిగినది.



# స్నేహబంధం గొప్పది, విలువైనది



## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో దామెర ఎస్ఐ అశోక్

చిట్యాల, అక్టోబర్ 6 మేజర్ న్యూస్: ఆత్మీయ బంధనంలో స్నేహబంధం గొప్పదని, విలువైనదని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999- 2000 బ్యాచ్ విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకోని ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి గుంటూరు పల్లి గ్రామానికి చెందిన దామెర ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొంక అశో క్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థానం చేరుకున్న ఆత్మీయ బంధం స్నేహ బంధాన్ని విడిపోలేమని మరోసారి గుర్తు చేసుకుందామన్నారు అనంతరం. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం ఉన్నత పాఠశాలకు ఒక కంప్యూటర్, పోడియం, రెండు టేబుల్స్, ఎలక్ట్రికల్ బెల్, హెడ్ మాస్టర్స్ చేర్, వైర్ లెస్ మౌత్ ను అందజేశారు. పాఠశాలలో విద్యార్థులు సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరి ఫైర్ మిషన్ ని రిపేర్ చేయించారు. చనిపోయిన మిత్రుల కుటుంబాలకు రూ. 28వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగడాల ఐలయ్య, ఐత రాజయ్య, శ్యాంసుందర్ రెడ్డి, నాగరత్నం, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, రాంబ్రహ్మాచారి, పాషా, విద్యార్థిని విద్యార్థులు శీలపాక రాజు, చిలుముల రాజేందర్, జెట్టి కుమార్, గుర్రం తిరుపతి, క్యాతం సతీష్, ఆకుల నరేష్, పిట్టల రాజు, బుర్ర సురేష్, భాస్కర్, గుండ సురేష్, ఉప్పుల కిరణ్ బండి రాజు, పర్లపెల్లి కుమార్, రమేష్, శంకర్, గోల్కొండ ధనుంజయ్, సరిగోమ్ముల రాజేందర్, బండారి రాజు, కల్వచర్ల కృష్ణమూర్తి, అంకం స్వప్న, శారద, సుమలత, కరుణశ్రీ, లావణ్య, రాజేశ్వరి, ప్రమీల, మేఘమాల, అరేపల్లి లక్మన్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో కుటుంబాలు కలిసి మెలసి ఉండి రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలి

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ బోడకుంటి**

బచ్చన్నపేట అక్టోబర్ 06(మేజర్ న్యూస్ సూర్య): ఆరు తరాల కుటుంబీకులను ఏకం చేసి ఒకే వేదికపై అందరూ కలుసుకొని కుటుంబాల బాగోగులు తెలుసుకొని ఏకమైన సందర్భం ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన బోడ కుంటి వంశీకులు గత తాత ముత్తాతల కుటుంబాల సభ్యులను ఏకం చేసి అందరం ఒకే వేదికపై నిలిచి అందరి బాగోగులు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని కుటుంబాల సభ్యులు అయిన బోడకుంటి శ్రీనివాస్ బోడకుంటి క్రాంతి కుమార్,బోడకుంటి అనిల్,బోడకుంటి శశిధర్,బోడ కుంటి పృద్వీలు ఏకమైయ్యారు.తన కుటుంబాలకు సంబంధించిన కుటుంబ సభ్యులను కలుస్తూ చరవాణిలో మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబానికి చెందిన వారము మనమందరము ఒక దగ్గర చేరి మన కుటుంబాల విషయాలను పంచుకుందామని తెలియచేసారు. ఆయా కుటుంబాలకు చెందిన వారందరూ వస్తామని చెప్పి ఈరోజు కలుసుకోవడం జరిగిందని వారు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆ కుటుంబాలలో ఒకరైన మాజీ ప్రభుత్వ విప్ బోడ కుంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలా ఒకే వేదికపై తమందరం చేరుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలానే ప్రతి కుటుంబం కలిసిమెలిసి ఉంటే రాబోయే తరాలకు మనము సందేశాన్ని ఇచ్చిన వారం అవుతామని అన్నారు. కలసిన వారిలో డాక్టర్ బోడ కుంటి రాములు, రిటైర్డ్ టీచర్ బోడ కుంటి మల్లయ్య, బోడ కుంటి ప్రభాకర్, తదితర కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఔదార్యం

**రోడ్డుమార్గంలో మూలమలుపున గల చెట్లకొమ్మల తొలగింపు**

**కృతజ్ఞతలు తెలిపిన సర్దార్ సర్వాయిపాపన్న ఆటో యూనియన్ సభ్యులు**



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్6,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నుంచి తాటికొండ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలోని మూలమలుపుల వద్ద పెరిగిన ముళ్ల పొదలు, రోడ్డుపై వ్యాపించిన చెట్లకొమ్మల వల్ల వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతోరోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.ఈ విషయాన్ని తాటికొండ గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ సభ్యులందరు మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.వారి కోరిక మేరకు స్పందించిన మాజీ వైస్ ఎంపీపీ ఆదివారం తన సొంత ఖర్చులతో జెసిబిని పంపించి తాటికొండ నుంచి స్టేషన్ ఘనపూర్ వరకు రోడ్డు పక్కన ఉన్న ముళ్లపొదలను రోడ్డుపైకి వ్యాపించిన చెట్లకొమ్మలను తొలగించడం జరిగింది.తమ గ్రామానికి గత ఐదు సంవత్సరాల నుంచి ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ గ్రామ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న చల్ల సుధీర్ రెడ్డి ఔదార్యానికి సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎండి సాజిత్, అధ్యక్షుడు మారపాక కుమార్, ఉపాధ్యక్షుడు బిట్ల నరేష్, కార్యదర్శి మారపాక స్వామి, సభ్యులు మారపాక శ్రీను, మారపాక శ్రీనివాస్ , మారపాక వీరస్వామి, మారపాక శ్రీనివాస్ , మారపాక ప్రేమ్ కుమార్, ఎండి ఎజాస్, పండుగ పరుశురాం, బొంగోని ప్రవీణ్, ఎం మురళి, బాణాల రాజు, ఇస్రం సారయ్య, బండి విఠల్, కావాటి రాజు, తాటికాయల రాజు, , నారబోయిన రామాంజనేయులు, మారపాక రామచంద్రు (ఆజాద్) తదితరులు పాల్గోన్నారు.